# గేటు పోతే గోవిందం..!

**అనంతపురం బ్యూరో మే 19 (ఆంధ్రప్రభ) :** 2021 జాతీయ ఆనకట్టల భద్రతా చట్టం ప్రకారం డ్యాము గా నిర్దిష్ట గుర్తింపు పొందిన అన్ని డ్యాములను ప్రతి సంవత్సరం క్షుణ్ణంగా తనిఖీ చేసి,వాటికి కావాల్సిన మరమ్మతులు,లీకేజీలకు సంబంధించిన డేటాను నిర్వహించాలి.అలా చేయకపోవడంతోనే శ్రీశైలం ప్రాజెక్టుకు ప్రమాదం ఏర్పడింది. శ్రీశైలం ఆనకట్ట భద్రతపై ఇప్పటికే పలువురు నిపుణులు చేసిన సిఫారసులన్నీ ప్రభుత్వాలు బుట్ట దాఖలు చేశాయి. నదీగర్భం రాతికట్టకోతకు గురవుతోందని, దాన్ని అడ్డుకునేందుకు కాంక్రీట్‌తో నింపిన స్టీల్ సిలిండర్లు దెబ్బతిన్నాయని, వాటి పునరుద్ధరణకు ప్రభుత్వం సత్వరం పూనుకోవాలని జాతీయ డ్యాం సేఫ్టీ అథారిటీ తాజాగా ఏపీ ప్రభుత్వానికి లేఖ రాసినా ఈ ప్రభుత్వాలకు పట్టలేదు. అలాగే నిరుడు తుంగభద్ర డ్యాం గేటు కొట్టుకుపోవడంతో నీళ్లన్నీ వృధాగా సముద్రం పాలయ్యాయి, దశాబ్దాల తరబడి వాటిని అలాగే వదిలేయడం,వెల్డింగ్ లో పగుళ్లను పట్టించుకోకపోవడం, తుప్పు పట్టి చిల్లులు పడిన గేట్లను గాలికి వదిలేయడంతోనే అలా జరిగింది. వీటిని ఎప్పటికప్పుడు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలతో బాగు చేయకపోతే జరిగే నష్టం ఊహాతీతం. మొత్తం గేట్లు మార్చాలని ఇంజనీరింగ్ నిపుణులు నివేదిక సమర్పించారు. గతంలో కొట్టుకుపోయిన గేట్లను తాత్కాలికంగా ఏర్పాటు చేసి వృధాగా పోతున్న నీటిని అడ్డుకున్నారు. ఈసారి భారీ వర్షాలు కురిస్తే గేట్ల పరిస్థితి ఎలా ఉంటుందో అని సీనియర్ ఇంజనీర్లు భయపడుతున్నారు. తుంగభద్ర జలాశయం నీటి మీద ఆధారపడి అనంతపురం, కర్నూలు, కడప జిల్లాలో ఉన్నాయి. ముఖ్యంగా అనంతపురానికి తాగు, సాగునీరు తుంగభద్ర నుంచి అందుతుంది.

శ్రీశైలం డ్యాం క్రింది భాగంలో ఏర్పడిన గొయ్యి ( ప్లాంజ్ పూల్) శ్రీశైలం డ్యాం పునాదుల క్రిందికి వెళ్లే పరిస్థితుల్లో ఉంది, తత్ఫలితంగా డ్యాం భద్రతకు ముప్పు వాటిల్లుతుంది.నిన్న తుంగభద్ర గేట్లు,నేడు శ్రీశైలం గొయ్యి,రేపు నాగార్జునసాగర్ గొయ్యి,ఇలా డ్యాముల భద్రత అగమ్యగోచరంగా మారింది. డ్యాములు తెగిపోతే జరిగే ప్రమాదాలను ఊహిస్తేనే భయం అవుతుంది. నిన్న చిన్న బుడమేరు వంక ఉప్పొంగితేనే మూడు లక్షల మంది విజయవాడ వాసులు నిరాశ్రయులైనారు, విజయవాడ అతలాకుతలమైంది, అలాంటిది శ్రీశైలం డ్యాం తెగితే విజయవాడ పూర్తిగా తుడిచి పెట్టుకుపోతుంది.అంటే విజయవాడ మొత్తం ఒక్కసారిగా నిర్జీవంగా మారిపోతుంది. అలాగే రాయలసీమ ప్రాంత ప్రజలు సాగునీరు కథ దేవుడెరుగు.. తాగడానికి నీళ్లు లేక దాహార్తితో క్షణం క్షణం చచ్చిపోతారు.అంటే విజయవాడది సుఖమరణం రాయలసీమది దుర్భర మరణంగా మారిపోతుంది.

కాబట్టి వెంటనే ఆంధ్ర ప్రదేశ్,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల భద్రతకు కావలసిన నిధులను కేటాయించాలి,ఈ విషయంలో కృష్ణ యాజమాన్య బోర్డు చొరవ తీసుకోవాలి.

**తుప్పు పట్టిన ఎంపీ ఆర్ గేట్లు:**

మిడ్ పెన్నార్ గేట్లు పూర్తిగా తుప్పు పట్టి పోయాయి. గత ఏడాది వీటికి డబ్బులు లేకపోవడంతో ఏడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి డబ్బు ఖర్చుపెట్టి గేట్లకు వెల్డింగ్ చేయించారు. తాత్కాలికంగా లీకేజీలు ఆపగలిగారు. డ్యాం నిండితే గేట్లు ఎత్తడానికి ఇబ్బందికర పరిస్థితి. గేట్ల నిర్వహణకు కనీసం నిధులు ఇవ్వకపోవడం ఆందోళన కలిగిస్తుంది. పీఏబీఆర్ జలాశయంలో ఒకరోజు కూడా గేటు ఇచ్చిన పాపాన పోలేదు. మరోవైపు జలాశయంలో చిల్లులు ఏర్పడి నీరు మొత్తం వృధాగా పోతోంది. బీటలు బారిన డ్యాం కు మరమ్మత్తులు చేయడానికి కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టిన ప్రయోజనం లేకపోయింది. ఇవే కాకుండా పేరూరు డ్యాము, చాగల్లు రిజర్వాయర్ లాంటి వాటి భద్రత ప్రశ్నార్థకంగా మారింది. ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన నిధులను విడుదల చేసి ముఖ్యంగా గేట్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.

**కాపలాలేని డ్యాములు:**

గతంలో జలాశయాల వద్ద రాత్రి పగలు ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో కాపలాదారులు పనిచేసేవారు. ప్రస్తుతం రాత్రి పడిందంటే జలాశయాల చుట్టూ చిమ్మ చీకటి తప్ప మాట్లాడే నాథుడు కనిపించడం లేదు. డ్యాముల మీద లైటింగ్ పూర్తిగా లేక చీకట్లు కమ్ముకుంటున్నాయి. వాటి నిర్వహణ ఏమాత్రం పట్టించుకోవడం లేదు.

## అనంతపురం కోసం
# మెగా సమ్మర్ సెలబ్రేషన్ ప్రకటించిన టొయోటా కిర్లోస్కర్ మోటార్

**అనంతపురం ప్రతినిధి, మే 19 (ఆంధ్రప్రభ) :** ఈ సీజన్ కోసం తమ మెగా సమ్మర్ సెలబ్రేషన్ ను టొయోటా ప్రారంభించింది. ఇది దక్షిణ భారతదేశంలోని అధీకృత టొయోటా డీలర్‌షిప్‌లలో అందుబాటులో ఉంటుంది. కొత్త కారు కొనడం, ఉన్న కార్లకు సర్వీసింగ్ చేయడం, సర్టిఫైడ్ యూజ్డ్ కార్లను గుర్తించటం లేదా వాహన ఉపకరణాలను అప్‌గ్రేడ్ చేయడం, ఆకర్షణీయమైన డీల్‌ను పొందడం దీంతో సాధ్యమవుతుంది. మెగా సమ్మర్ సెలబ్రేషన్ లో భాగంగా తమ కస్టమర్-ఫస్ట్ సిద్ధాంతానికి కట్టుబడి, వేసవి నెలల్లో కొత్త టొయోటా కార్లు, టొయోటా కార్ సర్వీస్, ఉపయోగించిన కార్ల కొనుగోలుపై కస్టమర్‌లకు విలువను అందించడం ఈ ప్రచారం లక్ష్యం. ఈ మెగా సమ్మర్ సెలబ్రేషన్ ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, తెలంగాణలలో టయోటా అధీకృత డీలర్‌షిప్‌లలో అందుబాటులో ఉంది. ఈ ప్రచారం గురించి టొయోటా కిర్లోస్కర్ మోటార్ సేల్స్-సర్వీస్-యూజ్డ్ కార్ - సౌత్ రీజియన్, చీఫ్ రిప్రజెంటేటివ్ - వైస్ ప్రెసిడెంట్, వైస్‌లైన్ గిగామణి మాట్లాడుతూ... టొయోటా కిర్లోస్కర్ మోటర్‌లో తమ లక్ష్యం అసాధారణమైన వాహనాలను అందించడంపై మాత్రమే కాదు, ప్రతి కస్టమర్ టచ్ పాయింట్‌ను సౌలభ్యం, సంరక్షణ, సంతృప్తితో పెంచడానికి కట్టుబడి ఉండటమన్నారు. మెగా సమ్మర్ సెలబ్రేషన్ తో, టొయోటా యాజమాన్య అనుభవానికి మరింత విలువను తీసుకురావాలని తాము లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ వేడుకలో భాగంగా తాము ఉచిత కార్ హెల్త్ చెకప్‌ను కూడా అందిస్తున్నాము, తద్వారా కస్టమర్లు నమ్మకంగా, ఉత్సాహంగా, మనశ్శాంతితో వేసవిలోకి డ్రైవ్ చేయవచ్చన్నారు.

## షాపుల ముందు చెత్త వేస్తే కఠిన చర్యలు
### మున్సిపల్ కమిషనర్

**అనంతపురం కార్పొరేషన్, మే 19, (ఆంధ్రప్రభ) :** అనంతపురము నగరంలో దుకాణదారులు వారి యొక్క షాపులలోనిలోని వ్యర్థాలను వారి షాపు ముందే పడవేయరాదని అనంతపురం నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. దీనివలన అనంతపురము నగరములో అపరిశుభ్రత పరిస్థితులు నెలకొనడమే కాకుండా ప్రజల యొక్క ఆరోగ్యం పైన కూడా ప్రభావం చూపుతున్నదని తెలిపారు. కావున రేపటినుండి ఎవరైతే వారి షాపులనందు చెత్తను బుట్టలు పెట్టుకోకుండా చెత్తను బయట పడివేస్తారో వారిపైన అపరాద రుసుములు విదించడం జరుగుతుందని కమిషనర్ బాలస్వామి తెలిపారు.

# మెడికల్ కళాశాలలో విద్యార్థుల మెస్ బిల్లులు పక్కదారి

### ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల ఎదుట ఆందోళన

**అనంతపురం విద్య, మే 19, (ఆంధ్రప్రభ) :** అనంతపురం నగరంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలో విద్యార్థుల మెస్ బిల్లులు దాదాపు 20 లక్షలకు పైబడి స్వాహా చేసిన ఇంతవరకు పోలీసులకు కంప్లైంట్ ఇవ్వకుండా నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఈరోజు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల దగ్గర ధర్నా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి హనుమంతురాయుడు కుల్లాయిస్వామి మాట్లాడుతూ కరువు జిల్లాకు ఎంతో చరిత్ర కలిగి ఎంతో మంది విద్యార్థి నాయకుల ఉద్యమ ఫలితంగా జిల్లాకు వచ్చిన ప్రభుత్వ మెడికల్ కళాశాలలో విద్యార్థుల మెస్ బిల్లులు స్వాహా చేయడం దారుణమని మండిపడ్డారు. వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు ప్రభుత్వ మెడికల్ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న తరుణంలో వాళ్లకు నచ్చిన ఆహారాన్ని తినడానికి ప్రతినెల ఒక్కొక్క విద్యార్థి 4000 రూపాయల నుంచి 6000 రూపాయల వరకు చెల్లించి మెస్ ఏర్పాటు చేసుకుంటున్నారు, విద్యార్థులు డబ్బులు చెల్లించడానికి మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ సపరేట్గా ఒక అకౌంటెంట్ ని ఏర్పాటు చేసి లావాదేవాలు చూస్తుండేవారు, అక్కడున్న అకౌంట్ విషయంలో ఏమాత్రం తెలియకుండా అంతా తానై చూసుకుంటున్నారు, విద్యార్థులకు గత కొన్ని రోజుల క్రితం మెస్ లో ఆహారం, సంవత్సరం నుండి స్నాక్స్ అందకపోవడంతో విద్యార్థులు ప్రశ్నించగా విషయం వెలుగులోకి రావడంతో పూర్తిగా సమాచారం సేకరిస్తే విద్యార్థులు అకౌంటెంట్ కి డబ్బులు చెల్లించిన అక్కడ పనిచేస్తున్న అకౌంటెంట్ తమ పర్సనల్ అకౌంట్ లోకి డబ్బులు వేపించుకొని కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించకపోవడంతో వాళ్లు సరుకులు నిలుపుదల చేశారు, అకౌంటెంట్ విద్యార్థుల నుండి డబ్బులు వేపిచ్చుకున్న పర్సనల్ అకౌంట్ నెంబర్ ఎవరిదని బయటపెట్టాలని డిమాండ్ చేశారు. మెడికల్ కళాశాలలో అకౌంటెంట్ విద్యార్థినిలను మీరు బయటకు చెబితే మీ మార్కులు మా దగ్గర ఉంటాయి మీ ఇంటర్నల్ మా దగ్గర ఉంటాయి మీరు మెస్ బిల్లులలో స్వాహా జరగలేదని బయటకు తెలపాలని లేకుంటే మీకు భవిష్యత్తు ఉండకుండా పోతుందని



మెడికల్ కళాశాల ముందు ధర్నా నిర్వహిస్తున్న ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు

మెడికల్ విద్యార్థినిలను భయపెట్టడం సరైనది కాదని మండిపడ్డారు..విచారణ కమిటీ నియమించి తొమ్మిది రోజులు గడుస్తున్న నివేదిక ఎందుకు అందలేదని ప్రశ్నించారు,,తక్షణమే మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఈ సంఘటన పైన పోలీస్ కంప్లైంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు, అదేవిధంగా ఎంతో చరిత్ర గలిగినటువంటి మెడికల్ కళాశాలలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జిల్లా కలెక్టర్ గారు మరియు రాష్ట్రస్థాయి వైద్య అధికారులతో తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శులు వెంకట్ నాయక్ చందు నగర అధ్యక్షులు మంజునాథ్ నగర కోశాధికారి నాని నగర సహాయ కార్యదర్శి సమీర్ నాయకులు పవన్ బాబ్జాన్ ప్రవీణ్ కార్తీక్ తౌసిఫ్ ఉమేష్ సుభాష్ సుభాహాన్ యశ్వంత్ సోమేశ్ యోగేంద్ర తదితరులు పాల్గొన్నారు.


**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

సమోదిత కార్యాలయం: 501, సల్కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ-110025 సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా ఉ॥11.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

**వేలం తేది : 29-మే-2025న ఉ॥11.00గం॥లకు**

| క్ర.సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు |
|---|---|---|---|
| 1 | జూబ్లీహిల్స్ | 103942514456 | విజయ్ కుమార్ |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్


# సంక్షేమానికి పెద్దపీట

### విద్యార్థుల కోసం ప్రత్యేక శ్రద్ధ
### జిల్లా అధ్యక్షుడు బ్రహ్మయ్య



సమావేశంలో మాట్లాడుతున్న బ్రహ్మయ్య

**అనంతపురం ప్రతినిధి మే 19 (ఆంధ్రప్రభ)** వాల్మీకుల సంక్షేమం కోసం సంఘం పూర్తి స్థాయిలో పనిచేస్తుందని జిల్లా అధ్యక్షుడు అరవకూరు బ్రహ్మయ్య తెలిపారు. వాల్మీకి భవన్లో ఏర్పాటుచేసిన కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. 10వ తరగతి ఇంటర్మీడియట్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సంఘం తరపున సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కష్టపడి చదువుకున్న విద్యార్థులకు సంఘం తరపున ఆర్థిక చేయూత అందించడం అభినందనీయమని తెలిపారు. ప్రతి సంవత్సరం ఈ విధంగా విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందిస్తున్నామని దీనివల్ల మిగిలిన వారికి స్ఫూర్తి కలుగుతుందన్నారు. జిల్లాలో వాల్మీకి సంఘం తరపున అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడానికి యాక్షన్ ప్లాన్ రూపొందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పీఎస్వోలకు
# రెండు రోజుల పాటు రిఫ్రెష్ కోర్సులు

### ప్రారంభించిన ఏఆర్ డీఎస్పీ

**అనంతపురం క్రైమ్, మే 19 (ఆంధ్రప్రభ)**

జిల్లాలోని పీఎస్వోలకు( గన్ మేన్ లు) రెండు రోజుల పాటు రిఫ్రెష్ కోర్సులు ప్రారంభమయ్యాయి. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు నిర్వహించిన రిఫ్రెష్ కోర్సులను ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి సోమవారం ప్రారంభించారు. రెండు రోజుల పాటు స్థానిక డి.టి.సి లో ఈ కోర్సులను నిర్వహించనున్నారు. ఫిట్ నెస్ , ముందస్తు జాగ్రత్తలు, డూస్ డోంట్స్ , వెపన్ పై పరిజ్ఞానం, ఫైరింగ్ , తదితర అంశాలపై తర్ఫీదు ఇవ్వనున్నారు. విజయవాడ ఐ ఎస్ డబ్ల్యూ విభాగం నుండీ విచ్చేసిన ఆర్ ఐ శ్రీనివాసరావు తగు మెళకువలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో జిల్లాలోని పలువురు పీఎస్వోలు పాల్గొన్నారు.



సిబ్బందికి సూచనలిస్తున్న డీఎస్పీ


**యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్**

**బంగారు ఆభరణాలైన తనఖా ఉంచిన ఆస్తుల యొక్క ఇ-వేలం కొరకు బహిరంగ ప్రకటన**

ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు యావన్మంది ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా దిగువ ఖాతాలలో తనఖా ఉంచిన బంగారు ఆభరణాల యొక్క బహిరంగ వేలం దిగువ పేర్కొనబడిన శాఖ వద్ద యాక్సిస్ బ్యాంక్ ద్వారా నిర్వహించుటకు ప్రతిపాదించబడినది. దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలు హామీ నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు ("గోల్డ్ లోన్ సౌకర్యం") తనఖా ఉంచుటపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సౌకర్యం పొందారు. పొందిన బంగారు రుణ సౌకర్యం నిమిత్తం వారు చెల్లించవలసిన మొత్తాన్ని చెల్లించుటకు రుణగ్రహీతలు / గ్యారంటార్లకు తెలుపుతూ రుణగ్రహీతలు / గ్యారంటార్లకు డిమాండ్ నోటీసులు జారీ చేయబడినవి. రుణగ్రహీతలు/గ్యారంటార్లు చెల్లించవలసిన రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, బ్యాంకు వారు తనఖా ఉంచిన వాటిని స్వాధీనపర్చుకుని మరియు "ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే, "ఉన్నది ఉన్నట్లుగానే", "అక్కడ ఏది ఉంటే అలాగే" మరియు "ఎటువంటి రుణబాధ్యత లేకుండా" 30 మే, 2025 (తేది)న మధ్యాహ్నం 12.30 నుండి మధ్యాహ్నం 3.30 (వేలం సమయం) వరకు దిగువ ఆస్తి షెడ్యూలులో మరింత ప్రత్యేకంగా పేర్కొనబడిన తనఖా ఉంచిన బంగారు ఆభరణాల యొక్క ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించారు.

**రుణగ్రహీతలు మరియు చెల్లించవలసిన బకాయి మొత్తం యొక్క వివరాలు**

| క్ర. సం. | శాఖ పేరు | రుణఖాతా నెంబరు | ఖాతాదారు పేరు | చెల్లించవలసిన మొత్తం బకాయి | డిమాండ్ నోటీసు తేది | స్థూల బరువు | నికర బరువు |
|---|---|---|---|---|---|---|---|
| 1 | గుంతకల్ అనంతపురం ఎపి | ***********7147 | వడ్డే మహేశ్వరి | 130411 | 04-ఆగస్ట్-24 | 13.5 | 12.5 |
| 2 | హిందూపూర్ ఎపి | ***********4932 | పూజారి విజయ భాస్కర్ | 144192 | 04-నవంబర్-24 | 30 | 29.5 |
| 3 | గుంతకల్ అనంతపురం ఎపి | ***********4816 | బోయ నరేష్ | 117790 | 24-మార్చి-25 | 16.8 | 16 |
| 4 | తాడిపత్రి ఎపి | ***********6954 | చాకలి గురుమూర్తి | 243122 | 25-అక్టోబర్-24 | 46.1 | 41.4 |
| 5 | తాడిపత్రి ఎపి | ***********4821 | ఎర్రగుడి శివశంకర్ రెడ్డి | 138459.81 | 03-ఏప్రిల్-25 | 31 | 28.4 |
| 6 | తాడిపత్రి ఎపి | ***********9484 | సయ్యద్ అరీఫా | 1565679 | 08-ఏప్రిల్-25 | 346.2 | 315 |
| 7 | పుట్టపర్తి పియుటి ఎపి | ***********9455 | దొమ్మర శ్రావణ్ కుమార్ | 157752 | 03-ఏప్రిల్-25 | 30.85 | 30.15 |
| 8 | గుంతకల్ అనంతపురం ఎపి | ***********8027 | ఏరూర్ రెడ్డి పణిపవన్‌కుమార్ | 87673 | 25-అక్టోబర్-24 | 10 | 9 |
| 9 | హిందూపూర్ ఎపి | ***********2033 | చాకలి హనుమంతరాయప్ప | 61128 | 02-జనవరి-25 | 7.7 | 7.3 |
| 10 | గుంతకల్ అనంతపురం ఎపి | ***********5298 | షేక్ అక్బర్ బాషా | 149994 | 07-జూన్-24 | 27 | 26 |
| 11 | పుట్టపర్తి పియుటి ఎపి | ***********7773 | చిన్నబాబయ్యగారి అరుణమ్మ | 72051 | 29-జనవరి-25 | 21.43 | 20.2 |
| 12 | హిందూపూర్ ఎపి | ***********3819 | షేక్ ఇంతియాజ్ | 48417 | 26-ఫిబ్రవరి-25 | 10.5 | 9.8 |
| 13 | గుంతకల్ అనంతపురం ఎపి | ***********9843 | బేల్దారి సురేష్ | 134262 | 07-జూన్-24 | 26 | 23.1 |

ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతా తొలగించుటకు / వేలం తేదీ మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ వారు అధికారం కలిగి ఉన్నారు. **మధ్యాహ్నం 12.30 నుండి మధ్యాహ్నం 3.30 మధ్య (సమయం)** ఆన్‌లైన్ https://egold.auctiontiger.net (ఆన్‌లైన్ అమ్మకందారు యొక్క వెబ్‌సైట్) లో నిర్వహించబడును. వివరణాత్మక నియమ నిబంధనల కొరకు, దయచేసి ఇవ్వబడిన వెబ్‌సైట్ https://egold.auction-tiger.net (ఆన్‌లైన్ అమ్మకందారు యొక్క వెబ్‌సైట్) నకు దయచేసి లాగాన్‌కండి.

సం/- అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్